అక్షింతలు

మన పెద్దవాళ్ళు పూజ చేసేటప్పుడు , పూజ పూర్తి అయ్యాక భగవంతుడి ఆశీర్వాదం మన మీద ఉండాలి అని మన నెత్తి మీద అక్షింతలు చల్లుతారు. అక్షింతలు / అక్షతలు అంటే నీటితో తడిపిన బియ్యము. ఇవి విరిగి పోయి ఉండకూడదు.

అక్షింతలు మూడు రకాలు

శ్వేతాక్షతలు - ఏమీ కలపని తెల్లని బియ్యము. ఇవి అశుభ మయిన కార్యానికి మాత్రమే ఉపయోగించేవి

హారిద్రాక్షతలు - పసుపు కలిపిన బియ్యము. వీటిని పూజకు, ఆశీర్వదించేటప్పుడు ఉపయోగిస్తారు

రక్షాక్షతలు - పసుపు సున్నము కలిపిన బియ్యము

అదర్రా పిల్లలూ అక్షింతల కథ

Keywords: akshintalu, raksha akshintalu, swEtakshatalu, akshitalu, harita akshintalu, haridrakshatalu

PDF created with pdfFactory trial version www.pdffactory.com

దేవాలయములో ముఖ్యమయిన భాగములు - మూర్తులు - అర్చక ధర్మాలు

దేవాలయములు నిర్మించేటప్పుడు, వాటికి సంబంధించి ముఖ్యంగా నిర్మించవల్సిన భాగములు ఇవి అని మా తాతగారు కాశీభట్ల వీర రాఘవయ్య గారు చెప్పారు.

- గర్భాలయము
- అంతరాలయము
- ముఖ మండపము
- ఆలయ విమానం
- విమాన కలశము
- ధ్వజ స్తంభం
- ఆలయ ప్రాకారం
- గాలి గోపురం
- కళ్యాణ మండపము
- ఉత్సవ సమయంలో స్వామి వారిని ఊరేగించే వాహనములు ఉంచుటకు వాహనశాల
- యజ్ఞ శాల
- ఆలయము లోపల బావి

ఇవి ముఖ్యమయినవి ఎందుకు అంటారు అంటే, ఆయన చాల మంచి వివరణ ఇచ్చారు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

శిఖరం = స్వామి వారి శిరస్సు
గర్భాలయం = స్వామి వారి కంఠం
మంటపము = స్వామి వారి ఉదరం
ప్రాకారం = స్వామి వారి మోకాళ్ళు, పిక్కలు
గోపురము = స్వామి వారి పాదములు
ధ్వజము = స్వామి వారి జీవ స్థానము అని, అందుకు ఇవి అత్యంత ముఖ్యమయినవిగా పరిగణించాలి అని ఆయన చెప్పారు.

మూర్తులు

ఇక మూర్తుల విషయానికి వస్తే, ప్రతిష్ఠించబడిన శిలావిగ్రహములకు "ధ్రువ మూర్తులు" అని "మూల విరాట్టు" అని పేరు.

తామ్ర లోహంతో తయారు అయిన విగ్రహాలకు "కౌతుక మూర్తులు" అని పేరు. సమస్త పూజోపచారములు ఈ కౌతుక మూర్తులకి చేస్తారు.

తరువాత "ఉత్సవ విగ్రహాలు" చాల ముఖ్యమయినవి. ఈ ఉత్సవ విగ్రహాలకే ఆలయోత్సవాలు, గ్రామోత్సవాలు, కళ్యాణోత్సవాలు జరిపిస్తారు

"స్నపన మూర్తులు" - నిత్య నైమిత్తికాభిషేకములు ఈ మూర్తులకి చేస్తారు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అర్చక ధర్మాలు

సరే ఇక అర్చన వృత్తులకి వస్తే - అర్చకులు ప్రాతఃకాలమున లేచి, కాలకృత్యాలు నెరవేర్చుకుని , స్నానమాచరించి, పరిశుభ్రమయిన వస్త్రాలు ధరించి, బొట్టు ధరించి, దేవాలయానికి వెళ్ళి అక్కడి మాలిన్య ద్రవ్యాలు బయట పారబోసి, తీర్థ పాత్రలు శుద్ధి చేసి, తీర్థము తయారు చేసి స్వామి వారికి దీపారధన చేసి, తులసి, పుష్పములు మొదలయిన పూజా ద్రవ్యాలతో స్వామి వారికి అర్చన చెయ్యాలి అని తాతగారు చెప్పారు.

తరువాత స్వామి వారికి అన్నము, పెరుగు, నెయ్యి నివేదన చేసి , సాయంసమయమునందు స్వామి వారికి దీపారాధన చేసి అవసర నివేదన సమర్పిస్తారు అని - ఇవి అర్చకుని ప్రధాన ధర్మాలు అని చెప్పారు.

Keywords: Alayamulu, dEvatA mUrtulu, archaka dharmAlu, snapana mUrtulu, mUla virATTu, kautuka mUrtulu, utsava vigrahamulu, utsava vigrahAlu

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఏకాదశ రుద్రులు

పదకొండుగురు రుద్రులు ఈ క్రింది నామాలతో అలరారుతూ ఉంటారు

- అజపాదుడు
- అహిర్బుధ్న్యుడు
- త్ర్యంబకుడు
- వృషాకపి
- శంభుడు
- కపాలి
- దైవతుడు
- హరుడు
- బహురూపుడు
- ఉగ్రుడు
- విశ్వ రూపుడు

Keywords: ajapAduDu, ahirbhudhnyuDu, tryambakuDu, vRshAkapi, SambhuDu, kapAli, daivatuDu, haruDu, bahuroopuDu, ugruDu, viSwa roopuDu, ekA daSa rudrulu

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఏకాదశ స్థానాలు

ఏకాదశ రుద్రులు ఈ క్రింది ఏకాదశ స్థానాలలో తమ తమ పత్నులు ఏకాదశ రుద్రాణులతో నివసిస్తూ ఉండి ప్రజలను కాపాడుతూ ఉంటారు అట.

సోముడు లేక చంద్రుడు

సూర్యుడు

అగ్ని

వాయువు

జల

ఆకాశ

భూమి

ప్రాణ

తపః

హృదయ

ఇంద్రియ

Keywords: EkAdaSa sthAnamulu, EkAdaSa sthAnAlu, EkA daSa

PDF created with pdfFactory trial version www.pdffactory.com

మహావిష్ణువు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

మహావిష్ణువు విశ్వవిరాట్ రూపంలో విలసిల్లుతున్న సంగతి మనకి తెలిసినదే కదా.

ఆ జగత్స్వరూపునికి

- పాతాళం - పాదాలు
- రసాతలం - పార్ష్ణి భాగం
- మహాతలం - రెండు శుల్ఫాలు
- సుతలం - తొడలు, తల, తలజాను భాగం
- అతల వితలాలు - ఊరు భాగములు
- భూమి - పొత్తి కడుపు
- ఆకాశం - బొడ్డు
- స్వర్గ లోకం - వక్ష స్థలం
- మహార్లోకం - కంఠ సీమ
- జనో లోకం - ముఖం
- తపోలోకం - లలాటం
- సత్యలోకం - శిరస్సు
- దేవతలు - భుజములు
- దిక్కులు - చెవులు
- అశ్వని కుమారులు - ముక్కు
- శంఖం - ఘ్రాణేంద్రియం
- అగ్నిహోత్రుడు - ముఖం
- ద్యులోకం - కళ్ళు
- రాత్రింబవళ్ళు - కనురెప్పలు
- జలం - తాలు భాగం
- రసం - నాలుక
- యముడు - కోరలు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

- స్నేహకళలు - పలువరుస
- ధర్మం - స్థన భాగం
- అధర్మం - వెనుక భాగం
- సముద్రం - కుక్షి
- నదులు - నాడీ సమూహం
- వృక్షాలు - రోమాలు
- మేఘాలు - కేశాలు
- ఖాలం - గమనం
- రుద్రుడు - అహంకారం
- దేవగణం - షడ్జమాది స్వరాలు

మరి పై విశ్లేషణ , వర్ణన అంతా ఏమని చెబుతుంది ? ప్రకృతి అంతా అతడే అని. ఆయన సంకల్పం కారణంగా ఈ సృష్టి జరిగి వేయి విధాలుగా వికసించి విస్తరించింది.

ఇది అంతా ఎక్కడి నుంచి తీసుకున్నాను అని అనుకుంటున్నారా ? మొన్న ఆ మధ్య భాగవతం చదువుతుంటే కనపడినాయి.

తప్పులు ఎక్కడ అన్నా ఉంటే క్షమించి సరిదిద్దమని విన్నపము

మీ వంశీ

PDF created with pdfFactory trial version www.pdffactory.com

Keywords:

- mahA vishNu
- pAtALam - paadaalu
- rasAtalam - paarshiNa bhaagam
- mahAtalam - renDu Sulpaalu
- sutalam - toDalu, tala, talajaanu bhaagam
- atala vitalaalu - ooru bhaagamulu
- bhoomi - potti kaDupu
- aakASam - boDDu
- svarga lOkam - vaxa sthalam
- masaarlOkam - kanTha seema
- janO lOkam - mukham
- tapOlOkam - lalaaTam
- satyalOkam - Sirassu
- dEvatalu - bhujamulu
- dikkulu - chevulu
- aSwini kumaarulu - mukku
- Sankham - ghraaNEndriyam
- agnihOtruDu - mukham
- dyulOkam - kaLLu
- raatrimbavaLLu - kanureppalu
- jalam - tAlu bhaagam
- rasam - naaluka
- yamuDu - kOralu
- snEhakaLalu - paluvarusa
- dharmam - sthana bhaagam
- adharmam - venuka bhaagam
- samudram - kukshi
- nadulu - naaDI samooham
- vRxaalu - rOmAlu
- mEghaalu - kESAlu
- KAlam - gamanam
- rudruDu - ahankAram
- dEvagaNam - ShaDjamAdi svarAlu

PDF created with pdfFactory trial version www.pdffactory.com

పూజార్హత కలిగిన పుష్ప పత్రాలు

పూజకు అర్హమయిన పుష్ప పత్రాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి అని మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయ పూజారిగా ఉన్న మా మేనమామ కాశీభట్ల బాలకృష్ణ శర్మ గారు చెప్పారు.

పుష్ప

- ద్రోణ పున్నాగ
- మందార
- శ్రియావర్తం
- గన్నేరు
- తెల్ల జిల్లేడు
- తామర పువ్వు
- కలువ పువ్వు
- లొద్దుగ
- నల్ల ఉమ్మెత్త
- పాటల పుష్పం
- సంపెంగ పువ్వు
- మారేడు పుష్పం
- కానుక పుష్పం
- కొండ గోగు పువ్వు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

- మాదీఫల పుష్పం
- అవిశ పువ్వు
- ప్రియంగు పుష్పం
- దేవదారు పుష్పం
- కృత మాల పుష్పం
- అగ్నిమంధము
- జాజి పూలు
- మల్లె పూలు
- వాపిటి
- పికర్ణి
- ఆజిత
- కల్హార
- అతసీ

పత్రాలు

- బిల్వము
- తులసి
- రేలగరిక
- ఉత్తరేణు సంపెంగ
- నేరేడు
- దవనము

PDF created with pdfFactory trial version www.pdffactory.com

- తుమ్మి
- మరువము
- హ్రీబేరము
- వావిలి

మనము ఆఘ్రాణించినవి, రాలి పోయినవి, కరాసీతమయినవి, వస్త్రాసీతములయినవి, పురుగులు గలవి, ఛిద్రం అయినటువంటివి, కింజల్కములు లేనటువంటివి పూజకి అనర్హమయినవి అని చెప్పారు.

Keywords: drONa punnAga, mandAra , SriyAvartam, gannEru, tella jillEDu, tAmara puvvu, kaluva puvvu, lodduga, nalla ummetta, pATala pushpam, sampenga puvvu, mArEDu pushpam, kAnuku pushpam, konDa gOgu puvvu, mAdIphala pushpam, aviSa puvvu, priyangu pushpam, dEvadAru pushpam, kRtamAla pushpam, agnimandhamu, jAji poolu, malle poolu, vAvili, vikarNi, Ajita, kalhAra, atasI, bilvamu, tulasi, rElagarika, uttarENu sampenga, nErEDu, davanamu, tummi, maruvamu, hrIbEramu, vAvili

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఏకాదశ రుద్రాణులు

ఏకాదశ రుద్రుల పేర్లు చూశాము కదా...ఇప్పుడు ఏకాదశ రుద్రాణులు, అంటే ఏకాదశ రుద్రుల భార్యల పేర్లు చూద్దామా ?

ధీ

వృత్తి

అశన

ఉమ

నియుత్

సర్పి

ఇల

అంబిక

ఇలావతి

సుధ

దీక్ష

keywords: EkA dAsa rudrANulu, EkAdaSa rudrANulu, rudrula bhAryalu

PDF created with pdfFactory trial version www.pdffactory.com

రుద్ర స్వరూపాలు



తాతగారు కాశీభట్ల వీరరాఘవయ్యగారు, శంభో శంకరుని రుద్ర స్వరూపాలు పదకొండు అని, అవి ఈ క్రింది నామాలతో ఉన్నాయి అని చెప్పారు.

- విశ్వేశ్వర
- మహాదేవ
- త్ర్యంబక
- త్రిపురాంతక
- త్రికాగ్నికాల
- కాలాగ్నిరుద్ర

PDF created with pdfFactory trial version www.pdffactory.com

- నీలకంఠ
- మృత్యుంజయ
- సర్వేశ్వర
- సదాశివ
- శ్రీమన్మహాదేవ

Keywords:

- Sankara swarUpAlu
- rudra swarUpAlu
- Siva rUpamulu
- viSwESwara
- mahAdEva
- trya yambaka
- tripurAntaka
- trikAgnikAla
- kAlAgnirudra
- nIlakanTha
- mRtyunjaya
- sarvESwara
- sadASiva
- SrImanmahAdEva

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఋత్విక్కులు



డబ్బు తీసుకుని యజ్ఞం చేయించే పండితుడిని ఋత్విక్కు అంటారు అని మా తాతయ్యగారు కాశీభట్ల వీర రాఘవయ్యగారు చెప్పారు.

ఒక యజ్ఞంలో ఋత్విజులు పదహారు మంది ఉంటారు అని కూడ చెప్పారు. ఈ పదహారు మంది పేర్లు ఇవిగో

- అచ్ఛావాకుడు
- అధర్వ్యుడు
- అగ్నిద్రుడు
- బ్రహ్మ

PDF created with pdfFactory trial version www.pdffactory.com

- బ్రాహ్మణాచ్ఛంసుడు
- గ్రావస్థుడు
- హోత
- మైత్రావరుడు
- నేష్టుడు
- పోతుడు
- ప్రస్తోతుడు
- ప్రతి హర్తుడు
- ప్రతిపస్థాతుడు
- సుబ్రహ్మణ్యుడు
- ఉద్గాత
- ఉన్నేత

వీరు అందరూ లేనిదే యే యజ్ఞం అయినా పరిపూర్ణం కాదు అని చెప్తారు. ఇందులో కొంత మంది విశేష వివరాలు

అధర్వుడు - యజుర్వేద సారాన్ని ఔపోశన పట్టిన పండితుడు
హోత - యజ్ఞాన్ని ఆటంకం లేకుండా కొనసాగించగల పండితుడు. ఋగ్వేదంలో మహా పండితుడుగా ఉండవలె అని శాస్త్రం చెపుతోంది
బ్రహ్మ - అధర్వ వేద పండితుడు. ఈయన యజ్ఞానికి ప్రధమ సాక్షిగా నిలుస్తాడు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈ యజ్ఞాలు ముఖ్యంగా ఐదు రకాలు అని , ఇవి పంచ మహాయజ్ఞాలుగా పేర్కొనబడినాయి అని చెప్తారు.

దేవయజ్ఞ - ఈ యజ్ఞ విశేషం ఏమనగా దేవతలకు ఆహుతి అర్పించటం
పితృయజ్ఞ - పితృదేవతలకి తర్పణ చేయటం
భూతయజ్ఞ - సర్వ జంతుజాలానికి ఆహారం ఒసగటం
మనుష్యయజ్ఞ - సర్వ జనావళికి ఆహారం ఒసగటం
బ్రహ్మయజ్ఞ - వేదాలు వల్లిస్తూ మానవాళి సుఖసంతోషాల కొరకు చేసే యజ్ఞం

మన వేదాలలో 400 రకాల యజ్ఞాలు చెప్పబడినవి. అదర్రా పిల్లలూ మన యజ్ఞాలు, ఋత్విక్కుల విశేషాలు...

Keywords:
Rutvijulu, Rutvikku, rutvikkulu, accAvaakuDu, adharvuDu, agnidruDu, brahma, brAhmaNAcchAmsuDu, grAvasthuDu, hOta, maitrAvaruDu, nEshThuDu, pOtuDu prastOtuDu, prati hartuDu, pratipasthAtuDu, subrahmaNyuDu, udgAta, unnEta, dEva yagnam, manushya yagna, bhUta yagna, brahma yagna, pitru yagna

PDF created with pdfFactory trial version www.pdffactory.com

నాకు తెలిసిన, సేకరించగలిగిన వివరాల ప్రకారం మన 108 ఉపనిషత్తులు ఈ విధంగా వర్గీకరించబడినాయి. ఏవన్నా తప్పులు ఉంటే సహృదయంతో క్షమించి సరిదిద్దమని విన్నపము. మరిన్ని వివరాలు సేకరించి మీ ముందుకు తీసుకుని రావటానికి ప్రయత్నం చేస్తాను.

శృతి

ఋగ్వేదం
యజుర్వేదం
సామవేదం
అథర్వ వేదం

స్మృతి


ధర్మ శాస్త్రములు
పురాణాలు
రామాయణ, భారత, భాగవత ములు
ఆగమ శాస్త్రాలు
వేదంగాలు, ఉపవేద ములు

మీ వంశీ

Keywords: Upanishad, upanishat, aagama, dharma sastra

Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com




ఉపనిషత్తులు

ఋగ్వేదం

ఐతరేయ ఉపనిషత్తు
అక్షమాలిక ఉపనిషత్తు
ఆత్మబోధ ఉపనిషత్తు
బాహ్వృచ ఉపనిషత్తు
కౌశితకి బ్రాహ్మణ ఉపనిషత్తు
ముద్గళ ఉపనిషత్తు
నాదబిందు ఉపనిషత్తు
నిర్వాణ ఉపనిషత్తు
సౌభాగ్య లక్ష్మి ఉపనిషత్తు
త్రిపుర ఉపనిషత్తు

PDF created with pdfFactory trial version www.pdffactory.com



శుక్ల యజుర్వేదం

ఆధ్యాత్మ ఉపనిషత్తు

అద్వయ తారక ఉపనిషత్తు

భిక్షుక ఉపనిషత్తు

బృహదారణ్యక ఉపనిషత్తు

హంస ఉపనిషత్తు

ఐసవాస్య ఉపనిషత్తు

జాబాల ఉపనిషత్తు

మండల బ్రాహ్మణ ఉపనిషత్తు

మంత్రిక ఉపనిషత్తు

ముక్తిక ఉపనిషత్తు

నిరాలంబ ఉపనిషత్తు

పైంగళ ఉపనిషత్తు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

పర మహంస ఉపనిషత్తు
సత్యాయనియ ఉపనిషత్తు
సుబాల ఉపనిషత్తు
తార సార ఉపనిషత్తు
త్రిశిఖీ బ్రాహ్మణ ఉపనిషత్తు
తురియతీత అవధూత ఉపనిషత్తు
యాజ్ఞ్యవల్క్య ఉపనిషత్తు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

కృష్ణ యజుర్వేదం

అక్షి ఉపనిషత్తు

అమృత బిందు ఉపనిషత్తు

అమృత నాద ఉపనిషత్తు

అవధూత ఉపనిషత్తు

బ్రహ్మ పిద్య ఉపనిషత్తు

దక్షిణా మూర్తి ఉపనిషత్తు

ధ్యాన బిందు ఉపనిషత్తు

ఏకాక్షర ఉపనిషత్తు

గర్భ ఉపనిషత్తు

కైవల్య ఉపనిషత్తు

కాలాగ్ని రుద్ర ఉపనిషత్తు

కాళి సంతారణ ఉపనిషత్తు

కఠ ఉపనిషత్తు

కఠారుద్ర ఉపనిషత్తు

క్షురిక ఉపనిషత్తు

మహానారాయణ ఉపనిషత్తు

పంచ బ్రహ్మ ఉపనిషత్తు

ప్రాణాగ్ని హోత్ర ఉపనిషత్తు

రుద్రహృదయ ఉపనిషత్తు

సరస్వతి రహస్య ఉపనిషత్తు

శరీరక ఉపనిషత్తు

సర్వసార ఉపనిషత్తు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

స్కంద ఉపనిషత్తు

శుక రహస్య ఉపనిషత్తు

శ్వేతశ్వతార ఉపనిషత్తు

తైత్తిరీయ ఉపనిషత్తు

తేజో బిందు ఉపనిషత్తు

వరాహ ఉపనిషత్తు

యోగ కుండలినీ ఉపనిషత్తు

యోగ శిఖా ఉపనిషత్తు

యోగ తత్వ ఉపనిషత్తు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

సామ వేదం

అరుణి ఉపనిషత్తు
అవ్యక్త ఉపనిషత్తు
ఛందోగ్య ఉపనిషత్తు
దర్శన ఉపనిషత్తు
జాబాలి ఉపనిషత్తు
కేన ఉపనిషత్తు
కుండిక ఉపనిషత్తు
మహో ఉపనిషత్తు
మైత్రాయణి ఉపనిషత్తు
మైత్రేయ ఉపనిషత్తు
రుద్రాక్ష జాబాల ఉపనిషత్తు
సన్యాస ఉపనిషత్తు
సావిత్రి ఉపనిషత్తు
వజ్రసూచిక ఉపనిషత్తు
వాసుదేవ ఉపనిషత్తు
యోగ చూడామణి ఉపనిషత్తు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అథర్వ వేదం

అన్నపూర్ణ ఉపనిషత్తు

అథర్వశిఖ ఉపనిషత్తు

అథర్వశిరస్ ఉపనిషత్తు

ఆత్మ ఉపనిషత్తు

భస్మ జాబాల ఉపనిషత్తు

భావన ఉపనిషత్తు

బృహద్ జాబాల ఉపనిషత్తు

దత్తాత్రేయ ఉపనిషత్తు

దేవి ఉపనిషత్తు

గణపతి ఉపనిషత్తు

గరుడ ఉపనిషత్తు

గోపాల తాపనీయ ఉపనిషత్తు

హయగ్రీవ ఉపనిషత్తు

కృష్ణ ఉపనిషత్తు

మహావాక్య ఉపనిషత్తు

మండూక్య ఉపనిషత్తు

ముండక ఉపనిషత్తు

నారద పరివ్రాజక ఉపనిషత్తు

నృసింహ తాపనీయ ఉపనిషత్తు

పరబ్రహ్మ ఉపనిషత్తు

పరమహంస ఉపనిషత్తు

పాశుపత బ్రాహ్మణ ఉపనిషత్తు

ప్రశ్న ఉపనిషత్తు

రామ రహస్య ఉపనిషత్తు

రామ తాపనీయ ఉపనిషత్తు

శాండిల్య ఉపనిషత్తు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

శరభ ఉపనిషత్తు
సీత ఉపనిషత్తు
సూర్య ఉపనిషత్తు
త్రిపద్విభూతి మహానారాయణ ఉపనిషత్తు
త్రిపుర తపిని ఉపనిషత్తు

Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com



Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

భారతీయధర్మము - సంస్కృతి

(ప్రశ్నోత్తరములు) - వేదములు

1) ధర్మమునకు మూలగ్రంథమేది?

వేదములు ధర్మబోధనలో మూల గ్రంథములు.

2) ధర్మనిర్ణయమున ఇంకను ప్రమాణములేవి?

వేదములేగాక, ఆ వేదార్థమును చక్కగా గుర్తించిన ఋషులచే రచింపబడిన స్మృతులన్నియును. ఇంకను వారి ప్రవర్తనయు ధర్మవిషయమున ప్రమాణములు.

3) ధర్మమనగా నేమి?

ప్రపంచమునేది కాపాడుచున్నదో, ఏది యథార్థజ్ఞానమో అదియే ధర్మము. శుభములనొసగూర్చు యజ్ఞాదులయందు ప్రవర్తించుట, మాంసభక్ష పరద్రవ్యహరణాది పాపములలో ప్రవర్తింపకుండుట ధర్మమనబడును.

4) వేదమునకు పర్యాయపదములేవి?

శ్రుతులు, ఆమ్నాయములు, నిగమములు

5) శ్రుతులకు, స్మృతులకు గల భేదమేమి?

శ్రుతులనగా వేదములు. స్మృతులనగా ధర్మశాస్త్రములు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

6) శ్రుతులకు, స్మృతులకు ఆయా నామములెట్లు కలిగినవి?

ఋషులు తపస్సమాధిలో నున్నపుడు వేదమంత్రములు వారికి వినబడినవి. కావున అవి శ్రుతులైనవి. వేదార్థమును స్మరించి ఋషులు వాని కనుగుణముగా ధర్మశాస్త్రములను రచించిరి. కావున అవి స్మృతులైనవి.

7) శ్రుతిస్మృతి ధర్మాచరణమువలన ఫలమేమి?

శ్రుతిస్మృతులయందు చెప్పబడిన ధర్మము నాచరించుటవలన ఈ లోకమందు కీర్తియు, పరలోకమున నుత్తమస్థితి కలుగును

8) వేదములెన్ని? అవియేవి?

వేదములు నాలుగు. ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము అని వేదవిభాగము గలదు.

9) వేదములను రచించినదెవరు?

వేదముల నెవ్వడును రచింపలేదు.

10) వేదము లెట్లేర్పడినవి?

సృష్ట్యాదియందు భగవంతుని నిశ్వాసరూపముగా వేదాలేర్పడినవి.

11) వేదమను శబ్దమున కర్థమేమి?

'విద జ్ఞానే' అనే ధాతువునుండి వేదమను పద మేర్పడినది. వేదమనగా జ్ఞానమని యర్థము. ప్రత్యక్ష ప్రమాణములు, అనుమాన ప్రమాణములద్వారా గుర్తింపలేని యర్థమును దేని ద్వారా తెలియగల్గుదుమో దానికే వేదమని పేరు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

12) వేదములందు చెప్పబడిన ప్రధాన క్రియ యేది ?

వేదమందు యజ్ఞములు ప్రధానముగా చెప్పబడినవి.

13) యజ్ఞమందు ప్రధాన నిర్వాహకు లెవరు ?

యజ్ఞమునందు హోత, అధ్వర్యువు, ఉద్గాత, బ్రహ్మ యను నల్గురు ప్రధాన నిర్వాహకులుగ వ్యవహరింతురు.

14) వారెట్లేర్పడుదురు ?

ఋగ్వేదమును చక్కగా నేర్చినవాడు హోత. యజుర్వేదమును తెలిసినవాడు అధ్వర్యువు. సామవేద రహస్యము తెలిసిన వాడు ఉద్గాత. అథర్వణవేద క్రియావేత్త బ్రహ్మగ నుందురు.

15) వేదము వలన ఎట్టి ఫలము చేకూరును ?

వేదమంత్ర ప్రయోగము వలన వర్షము కురియుట, కామిల మొదలగు రోగములు తగ్గుట మొదలగునవి ఈ లోకమునందు కలుగు ప్రయోజనములు. స్వర్గము లభించుట, మోక్షము కలుగుట ఆధ్యాత్మిక ప్రయోజనములు.

16) మోక్షము వలన ప్రయోజనమేమి ?

పుట్టుట, ముసలితనము, రోగములు, మరణము, దుఃఖములు ప్రతి జన్మయందు కలుగుచుండును. ఇవియన్నియు నశించి శాశ్వతమైన యానందము మోక్షమువలన మాత్రమే కలుగును. కావున మోక్షమును పొందుటయే మానవుని ముఖ్య కర్తవ్యము.

17) మోక్షాసక్తి యెట్లు ఏర్పడును ?

ధర్మమును బహుకాలము ఆచరించుటవలన ఆధ్యాత్మికభావము ఉదయించి మోక్షాసక్తి కలిగి మానవుడు ముక్తికై యత్నించును.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

18) వేదములయందు ధర్మములెట్లు చెప్పబడినవి ?

వేదములయందు వర్ణధర్మములు, ఆశ్రమ ధర్మములని విభజించి ధర్మములు చెప్పబడినవి.

19) వర్ణములు, ఆశ్రమముల యందలి విభాగములను తెలుపుము ?

మానవులు నాలుగు వర్ణములుగ విభజింపబడినారు. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అని నాలుగు వర్ణములు గలవు. బ్రహ్మచర్యాశ్రమము, గృహస్థాశ్రమము, వానప్రస్థాశ్రమము, సన్న్యాసాశ్రమము అని నాలుగువిధములైన యాశ్రమములు గలవు. ప్రతి వర్ణమునకు, ప్రతి ఆశ్రమమునకు వేరువేరు ధర్మములు గలవు.

20) మోక్షమెట్లు కలుగును ?

ఏ వర్ణము వారు ఆ వర్ణ ధర్మములను, ఏ ఆశ్రమము వారు ఆ యాశ్రమ విధులను చక్కగా గుర్తించి యాచరించుటవలన పరిశుద్ధమైన మనస్సు, ఆధ్యాత్మిక భావములు కలిగి, బలపడి క్రమక్రమముగా ఆధ్యాత్మికానుభూతులు కలిగి మోక్షము కలుగును. వర్ణాశ్రమ ధర్మపాలనము వలననే మోక్షము కలుగును.

21) వేదపఠనమున గమనార్హమగు ముఖ్యాంశమేది ?

వేదపారాయణమున, స్వరము ముఖ్యమైనది. స్వరము లేక చదివిన వేదము ఫలము నొసంగజాలదు.

22) స్వరములెన్ని ? అవియేవి ? వాని లక్షణములేవి ?

స్వరములు ఉదాత్తము, అనుదాత్తము, స్వరితమని మూడు విధములు. ఉచ్చారణమందు నూర్ధ్వగతియందుచ్చరించుట ఉదా

PDF created with pdfFactory trial version www.pdffactory.com

త్తము అవరోహణమునందుచ్చరించుట అనుదాత్తము. ఒకే స్థలమున కొంత యారోహగతియందు మఱికొంత అవరోహగతియందు నుచ్చరించుట స్వరితము.

23) స్వరము లేనిచో నష్టమేమో యుదాహరణ పూర్వకముగా తెలుపుము.

వేదమునందు ప్రధానమైనది స్వరము. ఒకే పదమునకు రెండర్థములున్నప్పుడు ఒక్కొక్క స్వరముతో నుచ్చరించినప్పుడు ఒక్కొక్క అర్థము వచ్చును. అర్థమును బట్టి వెంటనే ఫలము కలుగుచుండును. పూర్వము వృత్రాసురుడు ఇంద్రుని సంహరింపదలచి యజ్ఞమునుచేసి కృత్యను సృష్టించెను. ఇంద్రుని సంహరింపుమను భావముతో ఒక వాక్యమును పలికెను. కాని యాతడు ఒక స్వరమునకు మఱియొక స్వరము నుచ్చరించెను. వెంటనే ఆ వాక్యమునకు ఇంద్రునియొక్క శత్రువును సంహరింపుమనెడి యర్థము వచ్చినది. వెంటనే కృత్య వృత్రాసురునే సంహరించినది. కావున స్వరముతో చక్కగా చదివినప్పుడే సరియైన యర్థము వచ్చి క్రియ సఫలమగును. లేనిచో అనేక నష్టములు చేకూరును.

24) స్వరములెట్లు నేర్వవలయును ?

స్వరములను పుస్తకములను చూచి చదువుటకు వీలులేదు. అవి యెట్లుచ్చరింపబడవలయునో గురువుగారి ద్వారా కొంతకాలము అభ్యసింపవలయును. కావున గురుకులమునకేగవలయును.

25) వేదములకు దేవతలెవరు ?

ఋగ్వేదమునకు అగ్ని, యజుర్వేదమునకు వాయుదేవుడు,

PDF created with pdfFactory trial version www.pdffactory.com

సామవేదమునకు సూర్యుడు. అథర్వవేదమునకు చంద్రుడు దేవతలు.

26) మంత్రజపము ప్రారంభమున అవశ్యముగా తెలియదగినవేవి ?

ప్రతి మంత్రమును జపించుటకు ప్రారంభమున ఆ మంత్రము యొక్క ఋషిని, దేవతను, ఛందస్సును తప్పక తెలిసికొని స్మరింపవలెను.

27) వానిని తెలియకున్న నష్టమేమి ?

మంత్రముల ఋషి, ఛందస్సు, దేవతలను తెలిసికొనకున్నను, స్మరింపకున్నను జపించువాడు, చేయించువాడు చలనములేని పదార్థమగుటయో, చీకటితో కూడిన గుంటలో పడుటయో జరుగును. మహాపాపము సంక్రమించును.

28) వేద సంప్రదాయములను గూర్చి వ్రాయుము ?

వేదసంప్రదాయములు రెండు విధములుగ నుండును. 1) బ్రహ్మ సంప్రదాయము. 2) సూర్య సంప్రదాయము. వ్యాసుడు తన శిష్యులైన పైల, వైశంపాయన, జైమిని సుమంతులకు బోధించినది బ్రహ్మసంప్రదాయము. యాజ్ఞవల్క్యుడు సూర్యుని నుండి నేర్చిన పద్ధతి సూర్యసంప్రదాయము.

29) వేదములను విభజించిన వారెవరు ?

సృష్ట్యాదియందు వేదములన్నియు ఒకే రాశిగ నుండెను. వానిని విడదీసి నాల్గువేదములుగ కూర్చినవాడు వ్యాసభగవానుడు. కావుననే ఆతడు వేదవ్యాసు డయినాడు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

30) వేదమాత చేయుచున్న ఉపదేశములలో నొకదానిని పేర్కొనుము?
బ్రాహ్మణ - క్షత్రియ - వైశ్య - శూద్రులందరు సుఖశాంతులతో నుండవలయునని, ప్రతివ్యక్తి అందరిలోను ఇష్టమైనవాడుగా కావలయునని, నలువైపుల నుండి మంగళకరమైన సంకల్పములే మనందరికి కలుగవలయునని, మాతృ పితృగురుదేవుల వలన జన్మ ధన్యము చేసికొనవలయునని కరుణాపూర్ణయగు వేదమాత దివ్యోపదేశము చేయుచున్నది.

ఛందశ్శాస్త్రము

31) వేదార్థ జ్ఞానమెట్లు కలుగును?
వేదార్థజ్ఞానము కలుగుటకు కేవల వేదాధ్యయనము సరిపోదు. వేదార్థములను, వేద రహస్యములను తెలిసికొనవలెనన్నచో ఆరు శాస్త్రములను క్షుణ్ణముగా గురుముఖతః చదువవలయును. ఈ ఆరు శాస్త్రములకే షడంగములని పేరు. ఈ ఆరు విద్యల యందు క్షుణ్ణమైన పాండిత్యము గలవాడు మాత్రమే వేదార్థ జ్ఞానమును పొందగల్గును.

32) షడంగము లేవి?
శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము అనునవి షడంగములు.

33) షడంగములకు వేద పురుషునకుగల సంబంధమేమి?
పురుషునకు అవయవములున్నట్లే వేద పురుషునకుగూడ అవయవములుండును. ఈ ఆరు శాస్త్రములను వేద పురుషునకు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఆఱు అవయవములగుచున్నవి. అవి యెట్లనగా శిక్ష వేద పురుషునకు ముక్కువంటిది. ఇట్లే, వ్యాకరణ శాస్త్రము ముఖము వంటిది ఛందస్సు పాదములు. నిరుక్తము కర్ణము. జ్యోతిషము కన్ను. కల్పము బాహువులు.

34) ఛందశ్శాస్త్రమనగా నేమి ?

ఆంధ్రభాషయందు ఉత్పలమాల, చంపకమాల యను వృత్తములున్నట్లే సంస్కృత భాషయందును వృత్తములుండును. అనుష్టుప్, ఆర్య మొదలగు అనేక భేదములు సంస్కృతమునందు గలవు. మంత్రములను చెప్పెడి పద్ధతికే ఛందస్సని పేరు.

35) ఛందశ్శాస్త్రమునకు మూలపురుషుడెవ్వడు? అతని గ్రంథమేది?

పింగళి నాగుడను మహర్షి ఛందశ్శాస్త్రమునకు మూల పురుషుడు. ఇందు ఎనిమిది అధ్యాయములు గలవు. ఈ గ్రంథమంతయు సూత్రములలో నుండును.

36) పింగళినాగుడు ఈ శాస్త్రమునెట్లు నిర్మించెను ?

అనేక విధములైన తపస్సులనుచేసి వేదముల సారాంశమును గ్రహించి వేదమాతయను గ్రహమువలన ఛందశ్శాస్త్రమును రచించెను.

7) ఈ మూలగ్రంథమునందెన్ని సూత్రములు గలవు?

పింగళనాగుని ఛందశ్శాస్త్రమునందు నాల్గు వందల సూత్రములు గలవు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

38) పింగళనాగుని సూత్రములెట్లుండును?

వ్యాఖ్యానము చదువనిచో సూత్రములను అర్థము చేసికొనుట చాలా కష్టము.

39) ఈతని సూత్రములకు వ్యాఖ్యానము లెన్నిగలవు? అందు ప్రసిద్ధమైనదేది?

ఈ గ్రంథమునకు నాల్గు వ్యాఖ్యలు ప్రసిద్ధములు, అందు హలాయుధుని మృతసంజీవని గొప్పది.

కల్ప సూత్రములు

40) కల్పసూత్రములనగా నేమి?

వేదమందలి యే మంత్రము ఏ కార్యమందుపయోగపడునో యెట్లుపయోగించవలయునో తెలుపునది కల్పసూత్రము. ఏ మంత్రము ఏ యజ్ఞమందుండునో ఈ కల్ప సూత్రములు తెలుపుచుండును.

41) కల్పసూత్రములను రచించినవారిలో ప్రసిద్ధులైన ఋషులెవ్వరు?

ఆశ్వలాయనుడు, బౌధాయనుడు, ఆపస్తంబుడు మొదలగు ఋషులు ప్రసిద్ధులు.

42) కల్పసూత్రములయందలి భేదమును వివరింపుడి.

కల్పసూత్రములు శ్రౌత సూత్రములు, స్మార్త సూత్రములని రెండు విధములు. స్మార్తసూత్రములు మరల గృహ్యసూత్ర

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ములు. ధర్మసూత్రములని రెండుగా విభజింపబడినవి. శుల్బ సూత్రములను కల్పసూత్రములే. అవి శ్రౌతసూత్రములందు చేరియుండును.

43) శ్రౌతసూత్రములలో ప్రతిపాదింపబడు విషయమేది ?
అగ్నిహోత్రము, దర్శపూర్ణమాస యాగములు, అనేక విధములైన సోమయాగములు చెప్పబడియున్నది.

44) గృహ్యసూత్రముల యందుండు విషయమేది ?
భారతీయులకు నిత్యము ఉరుపబడు షోడశసంస్కారముల పద్ధతులన్నియు గృహ్యసూత్రముల యందు నిరూపింపబడినది.

45) ధర్మసూత్రముల యందేమి గలదు ?
ప్రజలు సుఖశాంతులతో జీవించుటకై నిత్యము ఆచరింపదగిన విధులు, ధర్మవిషయములు అన్నియు ధర్మసూత్రముల యందు ఋషులచే చక్కగా తెలియజేయబడినవి.

46) కల్పసూత్రములలో ప్రసిద్ధములయిన కల్పసూత్రములను తెలుపుము
ఆశ్వలాయన కల్పసూత్రము, శాంఖాయన కల్పసూత్రము, కాత్యాయన సూత్రము, పారస్కర గృహ్యసూత్రము కాత్యాయన శుల్బసూత్రము.

47) ఇంతను ఇతర వేదశాఖలకు కల్పసూత్రములను రచించిన ప్రసిద్ధ మునులెవ్వరో పేర్కొనుము.
బౌధాయనుడు, ఆపస్తంబుడు, లాట్యాయనుడు, ద్రాహ్యాయణుడు, జైమిని. గోభిలుడు, ఖదిరుడు, వైతానుడు, కౌశికుడు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

వేదాంగములు

జ్యోతిశ్శాస్త్రము

48) జ్యోతిషమనగా నేమో క్లుప్తముగా తెలుపుము.

జ్యోతిషులకు సంబంధించినదియు, కాలమును తెలుపునది యగు శాస్త్రమే జ్యోతిశ్శాస్త్రము.

49) జ్యోతిశ్శాస్త్రము వేదమునకు ఎట్లుపకరించునో తెలుపుము.

కాలమునందు కొన్ని క్షణములు మంగళకరమైనవి యుండును. అట్టి మంగళకరములైన ముహూర్తము లెవ్వియో గుర్తించి ఆ సమయముల యందు యాగములను చేసినచో అట్టి యాగములు వెంటనే సత్ఫలితములనొసంగును. అట్టి సుముహూర్తములను కనిపెట్టుట జ్యోతిశ్శాస్త్రమువలన మాత్రమే సాధ్యపడును. కావున జ్యోతిశ్శాస్త్రము వేదమున కుపయోగపడుచు వేదాంగమైనది.

50) వేదాంగజ్యోతిషమును నిర్మించిన ఋషియెవ్వరు?

వేదాంగముగా జ్యోతిశ్శాస్త్రమును నిర్మించిన మహాముని లగధుడు.

51) జ్యోతిశ్శాస్త్రము నందుగల ప్రధాన భాగములేవి?

సిద్ధాంతము, సంహిత, హోరయనుమూడును జ్యోతిశాస్త్రము నందు ప్రధాన విభాగములు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

52) జ్యోతిశ్శాస్త్రము నందు గల నవగ్రహములను పేర్కొనుము?
రవి, చంద్రుడు, కుజుడు, రాహువు, గురువు, శని, బుధుడు, కేతువు, శుక్రుడు జ్యోతిశ్శాస్త్రము నందలి గ్రహములు.

53) జ్యోతిశ్శాస్త్రమును ప్రచారముచేసిన ఋషులెందరు? వారెవరు?
సూర్యుడు, బ్రహ్మ, వ్యాసుడు, వశిష్ఠుడు, అత్రి, పరాశరుడు, కశ్యపుడు, నారదుడు, గర్గుడు, మరీచి, మనువు, అంగిరసుడు, లోమశుడు, పులిశుడు, చ్యవనుడు, యవనుడు, భృగువు, శౌనకుడు అను పదునెనిమిది మంది జ్యోతిశాస్త్రమును ప్రచారము చేసిన సిద్ధాంతకర్తలు. వీరిలో సూర్యుడు, బ్రహ్మ దేవతలు, మిగిలినవారు మహర్షులు.

నిరుక్తము

54) నిరుక్తమనగానేమి?
ఇతర గ్రంథ సాహాయ్యమక్కరలేకనే పదములను నిర్వచించుచూ అర్థములను తెలియజేయునదియే నిరుక్తమనబడుచున్నది.

55) బ్రాహ్మణ గ్రంథములకు, నిరుక్తమునకు గల భేదమేమి?
వేద మంత్రముల యందుండు పదములకు తాత్పర్యమును తెలియజేయు గ్రంథములే బ్రాహ్మణములనబడుచున్నవి. బ్రాహ్మణ గ్రంథముల వలనను తాత్పర్యము పరిపూర్ణముగా తెలియదు. నిరుక్తమందలి నిర్వచన పద్ధతుల ద్వారా వేదపదముల తాత్పర్యము విశదముగా తెలియును.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

౫౬) నిరుక్తమును రచించినదెవరు? అందలి అధ్యాయములెన్ని?

యాస్కుడను మహాముని నిరుక్తమును రచించెను. పదములు నిఘంటురూపముగ నుండును. వాని వ్యాఖ్యానమును యాస్కుడు చక్కగా తెలిపెను. ఈ గ్రంథమునందు ఐదు అధ్యాయములున్నవి.

౫౭) యాస్కమహర్షి వేదవ్యాఖ్యానములయందు ప్రామాణికులుగా తలచిన ఋషులెవ్వరు ?

యాస్కముని శాకల్యని, గార్గ్యని ప్రామాణికులుగా భావించెను. శాకల్యుడు ఋగ్వేదమునకు పదకారుడు. గార్గ్యుడు సామవేదీయ సంహితకు పదకారుడు. వీరిరువురు గొప్ప ఋషులు.

౫౮) నిరుక్తమందలి కాండములెన్ని? అవియేవి?

నిరుక్తమునందు మూడు కాండములు గలవు. మొదటిది నైఘంటుకకాండ, రెండవది నైగమకాండ, మూడవది దేవతాకాండ.

౫౯) యాస్కమునికంటె ముందుగా రచింపబడిన నిరుక్తగ్రంథము లెన్ని? వాటిని రచించిన ఋషులెవ్వరో పేర్కొనుము?

యాస్కముని తన నిరుక్తమునందు ప్రాచీనులైన పదమున్గురు ఋషులను నిరుక్తగ్రంథకర్తలుగా పేర్కొనినాడు.

1. ఔపమన్యవుడు 2. ఔదుంబరాయణుడు 3. వార్ష్యాయణి
4. గార్గ్యుడు 5. ఆగ్రాయణుడు 6. శాకపూణి 7. ఔర్ణనాభుడు
8. తైటికి 9. గాలవుడు 10. స్థౌలాష్ఠీవి 11. క్రౌష్టుకి

PDF created with pdfFactory trial version www.pdffactory.com

12. కాత్థక్యుడు 13. కౌత్సవ్యుడు 14. యాస్కుడు. వీరిలో పదునాల్గవ నిరుక్తకారుడు యాస్కుడు.

60) యాస్కమహర్షి నిరుక్తమునెట్లు రచించగల్గెను ?

యాస్కముని శంకరుని యజ్ఞముచే మెప్పించి యాతని యనుగ్రహము వలన నిరుక్తజ్ఞానమును పొంది రచించగల్గెను.

శిక్ష

61) శిక్షయనగా నేమో తెలుపుము.

వేదమంత్రముల యందలి అచ్చులు, హల్లులు ఎట్లుచ్చరింపవలయునో స్పష్టముగా తెలుపు గ్రంథమునకే శిక్షయని పేరు.

62) శిక్షాగ్రంథము యొక్క ప్రయోజనము ఏ గ్రంథమందు తెలుపబడినది ?

తైత్తిరీయోపనిషత్తునందు శిక్షాగ్రంథము యొక్క స్వరూపము, ప్రయోజనములు తెలుపబడినవి.

63) శిక్షాగ్రంథములయందే యే విషయములు నిరూపింపబడును ?

వర్ణములు, స్వరములు, మాత్రలు, బలము, సామ, సంతానము అను విశేష విషయములన్నియు శిక్షాగ్రంథములయందు స్పష్టముగా నిరూపింపబడును.

64) పూర్వకాలమున మహర్షులచే రచింపబడిన శిక్షాగ్రంథములు ఎన్ని లభించుచున్నవి ?

ప్రస్తుతము ముప్పది శిక్షాగ్రంథములు లభించుచున్నవి.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

౮౫) శిక్షాగ్రంథములు రచించిన వారిలో కొందరు ఋషులను పేర్కొనుము.

యాజ్ఞవల్క్యుడు, వశిష్ఠుడు, కాత్యాయనుడు, పరాశరుడు, నారదుడు, శౌనకుడు, గౌతముడు, పాణిని మొదలైన ఋషులు శిక్షాగ్రంథములను రచించిరి.

౮౬) శిక్షా గ్రంథములలో దేనికి మిక్కిలి ప్రాముఖ్యము కలిగినది ?

పాణిని మహర్షి రచించిన శిక్షాగ్రంథమునకే లోకమున నెక్కువ ప్రాముఖ్యము లభించినది.

౮౭) శిక్షాగ్రంథములయందు భేదమున్నదో లేదో తెలుపుము.

వేదములనుబట్టి శిక్షాగ్రంథములలో భేదమేర్పడుచున్నది. అనగా ఒక్కొక్క వేదమునకు ఒక్కొక్క విధమైన శిక్షలుండును. శుక్ల యజుర్వేదమునకు యాజ్ఞవల్క్యుని శిక్షాగ్రంథమనుబంధముగా నుండును. సామవేదమునకనుకూలముగా నారదమహర్షి వ్రాసిన శిక్షాగ్రంథముపయోగపడును. ఇట్లు వేద భేదమునుబట్టి శిక్షాగ్రంథముల యందును భేదమేర్పడినదని తెలియవలెను.

వ్యాకరణము

౮౮) వ్యాకరణ శాస్త్రమనగా నేమి ?

భాషయందు ప్రకృతి ప్రత్యయములను విభాగించుచు పదములను సంస్కరించి వ్యాఖ్యానము చేయు శాస్త్రమే వ్యాకరణ శాస్త్రమనబడుచున్నది.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

69) వ్యాకరణ శాస్త్రము యొక్క ప్రయోజనములలో కొన్నిటిని తెలుపునది.

1. వ్యాకరణము భాషకు దీపము వంటిది. వ్యాకరణము లేనిచో భాషయుండదు. శబ్దజ్యోతి లేనిచో ప్రపంచము అంధకారమయమై యుండెడిది.

2. సంస్కృత భాషయందున్న వేదములను తెలిసికొనుటకు భాషాజ్ఞానము అందుకు వ్యాకరణము అత్యవసరము.

3) వ్యాకరణ నియమముల ననుసరించి యజ్ఞములు చేయువారు మంత్రములను చెప్పవలయును. కావున వ్యాకరణము అవసరము.

70) సంస్కృత భాషయందు వ్యాకరణము లెన్నిగలవు ?

సంస్కృత భాషయందు తొమ్మిది వ్యాకరణములు గలవు.

71) నవవ్యాకరణములను తెలుపుము.

ఐంద్రము, చాంద్రము, కాశకృత్స్నము, కౌమారము, శాకటాయనము, సారస్వతము, ఆపిశలము, శాకలము, పాణినీయము అనునవి సంస్కృత భాషయందున్న నవవ్యాకరణములు.

72) నవవ్యాకరణముల యందును ప్రసిద్ధమైనదేది ?

పాణినిముని రచించిన వ్యాకరణము నవవ్యాకణముల యందు ప్రసిద్ధమైనది.

73) పాణిని రచించిన వ్యాకరణము పేరేమి ? అందెన్ని అధ్యాయములున్నవి ? ఆ గ్రంథమెట్లుండును ?

PDF created with pdfFactory trial version www.pdffactory.com

పాణిని రచించిన వ్యాకరణమునకు అష్టాధ్యాయి యనిపేరు. ఇందెనిమిది యధ్యాయములు గలవు. ఈ గ్రంథమంతయు సూత్రరూపమున రచింపబడినది.

74) పాణిని అష్టాధ్యాయి నెట్లు రచింపగల్గెను ? అందెన్ని సూత్రములున్నవి ?

తపస్సుచే ఈశ్వరుని మెప్పించి యాతని యనుగ్రహము వలన అష్టాధ్యాయిని రచింపగల్గెను. అందు సుమారు 4000 సూత్రము లున్నవి.

75) పాణిని తరువాత వ్యాకరణ శాస్త్రమును వృద్ధిపొందించిన ఋషులెవ్వరు ?

పాణిని సూత్రములను వ్రాయగా వరరుచిముని సూత్రములకనుబంధముగా వార్తికములను రచించెను. తరువాత ఆదిశేషుడే పతంజలి మునిగా అవతరించి పాణిని సూత్రములకు వ్యాకరణ మహాభాష్యమును రచించెను.

ఉపాంగములు

76) ఉపాంగములనగానేమి?

వేదమందలి విజ్ఞానమును నిరూపించుచు, మోక్షప్రాప్తికి మార్గములను చూపు శాస్త్రములకే ఉపాంగములనిపేరు. వీనినే దర్శనములనియు వ్యవహరింతురు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

77) దర్శనములందలి భేదములను తెలుపుడి.

దర్శనములు స్థూలముగా రెండు విధములు. వైదిక దర్శనములు, అవైదిక దర్శనములు. వేదమును ప్రమాణముగా గ్రహించినవి వైదికములు, వేద విరుద్ధమైనవి అవైదికములు. వేద విరుద్ధ దర్శనములు.చార్వాకదర్శనము, జైనదర్శనము, బౌద్ధదర్శనము మొ॥ వేదమునంగీకరించిన దర్శనములారు. ఇవియే యుపాంగములు. 1. న్యాయదర్శనము 2. వైశేషికదర్శనము 3. సాంఖ్యదర్శనము 4) యోగదర్శనము 5)పూర్వమీమాంసా దర్శనము 6. వేదాంతదర్శనము (ఉత్తర మీమాంసా దర్శనము)

78) చార్వాకదర్శనమేమి తెలుపును ? దర్శనములలో దాని స్థితి యెట్టిది ?

అగ్నిహోత్రాదికర్మములు, జన్మము, మోక్షము వీని నంగీకరింపదు. భగవంతుడు లేడనును. అవైదిక దర్శనములలో చార్వాకముకంటె జైనము, జైనముకంటె బౌద్ధ దర్శనము గొప్పది.

79) చార్వాకదర్శనమునకు మూలపురుషుడెవడు ?

బృహస్పతియే చార్వాకదర్శనమునకు మూలపురుషుడు.

80) జైనదర్శనమునకు మూలపురుషుడెవడు ? ఈ మతమునకుగల మతియొక నామమేది ?

జినుడను మహాపురుషుడు జైన దర్శనమునకు మూలపురుషుడు ఈ మతమునకే ఆర్హతమతమని పేరు.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

81) జైనాచార్యు లెందరు? వారిలో వర్ధమానుని గూర్చి తెలుపుము.
ఇరువదియిద్దఱు జైనాచార్యులు గతించినపిమ్మట పార్శ్వనాథుడు, ఆ తరువాత వర్ధమానుడు జైనాచార్యులయిరి. వర్ధమానుడు, వైశాలీరాజకుమారుడు.

82) జైనమతము నందలి కొందరు ప్రామాణికులను తెలుపుము.
వర్ధమానుడు, ఉమాస్వాత్యాచార్యుడు, హేమచంద్రసూరి.

83) బౌద్ధ దర్శన స్థాపకుడెవడు?
బుద్ధ భగవానుడే బౌద్ధ దర్శనము స్థాపించెను.

84) బౌద్ధులలోని ప్రధాన భేదములను వివరింపుము.
వైభాషికులు, సౌత్రాంతికులు, యోగాచారులు, మాధ్యమికులు అని బౌద్ధులు ప్రధానముగా నాల్గు మతములుగ నుందురు. మరల హీనయానము, మహాయానమని బౌద్ధులలో రెండు శాఖలుగలవు. వైభాషికులు హీన సంప్రదాయమును, మిగిలినవారు మహాయాన సంప్రదాయమును పాటింతురు.

85) బౌద్ధమతము నందలి రత్నములెవ్వి?
శీలము, సమాధి, ప్రజ్ఞ అని బౌద్ధమతమునందు మూడు రత్నములు గలవు.

వైదిక దర్శనములు (ఉపాంగములు)

న్యాయ దర్శనము

86) న్యాయశాస్త్రమునకు మూలపురుషుడు. అతని రచనను గూర్చి తెలుపుము.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

గౌతమమహర్షి న్యాయశాస్త్రమునకు మూలపురుషుడు. ఈతడు న్యాయసూత్రములను రచించెను. ఇందు ౫౨౮ సూత్రములు గలవు.

౮౨) న్యాయశాస్త్రమునందలి విషయమును, కొందరు ప్రసిద్ధులను పేర్కొనుము.

న్యాయశాస్త్రమునందు వాదవిషయములు, భౌతిక పదార్థజ్ఞానముండును. దీనికే తర్కశాస్త్రమని పేరు. ఉద్యోతకరుడు, విశ్వనాథభట్టు, ఉదయనుడు, జగదీశుడు మొదలైనవారు ప్రసిద్ధులు. భాష్యకర్త వాత్స్యాయనమహర్షి.

వైశేషిక దర్శనము

౮౩) వైశేషిక దర్శనమునకు మూలపురుషుడెవ్వడు ? ఆతని గొప్పదనమెట్టిది ?

కణాదుడను మహర్షి వైశేషిక దర్శనమునకు మూలపురుషుడు. భౌతిక విజ్ఞానమున పరమాణువును కనిపెట్టిన ఋషి ఇతడే.

౮౪) ఈ దర్శనమునందు భాష్యకర్త ఎవరు ? ప్రసిద్ధులను కొందరిని పేర్కొనుము.

ప్రశస్తపాదుడు వైశేషిక భాష్య రచయిత. వ్యోమశివాచార్యుడు, శ్రీధరుడు శ్రీవత్సుడు మొదలైనవారు ప్రసిద్ధులు.

సాంఖ్య దర్శనము

౮౫) సాంఖ్యదర్శ ప్రవక్తయెవరు ? ఆతని గ్రంథమున సూత్రములెన్ని ?

PDF created with pdfFactory trial version www.pdffactory.com

కపిలమహర్షి సాంఖ్యదర్శనప్రవక్త. కపిల సూత్రమనెడి యాతని గ్రంథమున 520 సూత్రములుగలవు.

91) ఈ దర్శనమందు ప్రసిద్ధరచనలేవి ?
ఈశ్వరకృష్ణుని సాంఖ్యకారికలు, గౌడపాద విజ్ఞాన భిక్షువుల భాష్యములు తత్త్వకౌముది.

యోగదర్శనము

92) యోగదర్శనమూలకర్త గురించి ప్రసంగింపుము.
పతంజలియను ముని యోగదర్శనము నందు సూత్రములను రచించెను. అదియే మొదటి గ్రంథము. హిరణ్యగర్భుడే సృష్ట్యాది యందు యోగదర్శనమునకు మూలపురుషుడు.

93) యోగదర్శనమున ప్రమాణ గంతములేవి ?
భోజరాజుని భాష్యము, అనంతాచార్యుని చంద్రిక. ఆత్మారామ యోగి వ్రాసిన హఠయోగప్రదీపిక ముఖ్యములు.

పూర్వమీమాంస లేక కర్మమీమాంస

94) పూర్వమీమాంసా శాస్త్రమునకు మూలభూతుడైన ఋషి యెవరు ? ఆ గ్రంథ మెట్టిది ?
జైమిని మహర్షి పూర్వమీమాంసా శాస్త్రమునకు మూలపురుషుడు పంద్రెండు అధ్యాయములతో పూర్వమీమాంసా శాస్త్రమును నిర్మించెను. ఇది కర్మకాండను బోధించును.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

95) మీమాంసా శాస్త్రమందలి ప్రధానమైన ప్రమాణ గ్రంథములేవి ?
కుమారిలభట్టు వ్రాసిన తంత్రవార్తికము, శబరస్వామి వ్రాసిన భాష్యము గొప్ప ప్రామాణిక గ్రంథములు.

వేదాంత దర్శనము

96) ఉత్తరమీమాంసా చరిత్రమును క్లుప్తముగా తెలుపుము.
బాదరాయణుని (వ్యాసుడు) బ్రహ్మసూత్రము లీ దర్శనమునకు మూలము. ఉపవర్షుడు వృత్తి గ్రంథమును రచించెను. జగద్గురు శంకర భగవత్పాదాచార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు మొదలైన వారెందరో బ్రహ్మసూత్రభాష్యములను రచించిరి.

97) స్కంధత్రయమును, ముఖ్య సంప్రదాయములను తెలుపుము.
బ్రహ్మసూత్రములు, భగవద్గీత, ఉపనిషత్తులను స్కంధత్రయమందురు. అద్వైతము, విశిష్టాద్వైతము, ద్వైతము, నింబార్క సంప్రదాయము, వల్లభమతము, చైతన్య సంప్రదాయము, శక్తి సంప్రదాయము మొదలైనవి ముఖ్యములు.

98) భారతీయ వాఙ్మయమునందలి యితరమతములేవి ?
వీరశైవము, శైవము, వీరవైష్ణవము, రసేశ్వరమతము, పాశుపతము ప్రత్యభిజ్ఞామతము మొదలైనవి ముఖ్యమతములు.

ఉపవేదములు

99) ఉపవేదములెన్ని ? అవియేవి ?

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఉపవేదములు నాలుగు. అవి 1. ఆయుర్వేదము 2. ధను ర్వేదము 3. శిల్పవేదము 4 గాంధర్వవేదము.

100) భారతీయుల యితర శాస్త్రములెవ్వి ? వాని మూలపురుషులెవరు?

అర్ధశాస్త్రము - దీనికి కౌటిల్యుడు (చాణక్యుడు) మూలము. 2. నాట్యశాస్త్రము దీనికి భరతమహర్షి మూలము. 3. కామ శాస్త్రము - వాత్స్యాయనముని మూలము. 4. సాహిత్య శాస్త్రము - భరతమునియే మూలము. వాస్తుశాస్త్రాదులు జ్యోతి శ్శాస్త్రమునందు చేరును 5. సంగీతశాస్త్రము - నారదాదులు మూలము.

101) భారతీయ వాఙ్మయమున కళలెన్ని ?

భారతీయ వాఙ్మయమున 64 కళలు గలవు.

102) ఉపకళలెన్ని ?

భారతీయుల ఉపకళలు 108 గలవు.

103) పురాణములెన్ని ? అవయేవి ?

పురాణములు పదునెనిమిది. అవి ఈ క్రింది విధముగా నున్నవి. 1. మత్స్య పురాణము 2. మార్కండేయ పురాణము 3. భాగ వతము 4. భవిష్య పురాణము 5. బ్రహ్మాండ పురాణము 6. బ్రహ్మవైవర్త పురాణము 7) బ్రహ్మ పురాణము 8. వరాహ పురాణము 9) వామన పురాణము 10) విష్ణు పురాణము 11. వాయు పురాణము 12. అగ్ని పురాణము 13. నారసింహ పురాణము 14. పద్మ పురాణము 15. లింగ పురాణము 16. గరుడ పురాణము 17. కూర్మ పురాణము 18. స్కాంద పురాణము.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

Key words: Veda, Dharma, Prashna - Uttaramulu. Kalpa Sutramu, Niruktamu, Jyotishya Sastramu. Puranamulu, Upa Vedamulu, Vedanta Darshanamu.

Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ధర్మో రక్షతి రక్షితః



నేను తొమ్మిదీ, పదో తరగతిలో చదువుతున్నప్పుడు కరుణమ్మ గారు అని ఒక తెలుగు మాష్టారు ఉండేవారు. ఆవిడ చాలా అద్భుతంగా పాఠాలు చెప్పేవారు. ఆవిడ అవడానికి క్రిష్టియన్ అయినా చాలా హృద్యంగా మన హిందువుల భాగవతం, భారతం, రామాయణం గురించి, వాటిలో సారం గురించి , పద్యాలు అవీ మా పిల్లలందరికీ స్పష్టంగా చక్కగా అందరికీ అర్ధం అయ్యేటట్లు చెప్పేవారు.

అదీ మన ఆంధ్రులు, తెలుగు వారి గొప్పదనం.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఒకరకంగా నాకు తెలుగు భాష మీద బాగా పట్టు రావటానికి, మమకారం కలగడానికి తాతగారు, అమ్మమ్మల తర్వాత ఆవిడ తరగతులు ఒక కారణం. చాలా ఓపిక ఉండేది ఆవిడకి. పిల్లలకి అర్ధం కాకపోతే ఎన్ని సార్లు చెప్పడానికి అయినా విసుక్కునేవారు కాదు.

పెద్దవారు , ఉపాధ్యాయులు పెట్టిన అమూల్యమయిన ఆ విద్యాభిక్ష ఋణం ఎలా తీర్చుకోవాలో తెలీదు నాకు. ఈ రకంగా వారిని తల్చుకుని అయినా వారి ఋణం తీర్చుకుందాము అని ప్రయత్నం మొదలు పెట్టాను.

సరే ఇక ఈ యక్షప్రశ్నల సంగతికి వస్తే , నేను ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉన్నప్పుడు, హైదరాబాదులోని గాంధీనగర్, మా ఇంటికి దగ్గరలో ఉన్న అశోక్ నగర్లోని సిటి సెంట్రల్ లైబ్రరీలోకి పుస్తకాల రెఫరెన్సు కి ఖాళీ ఉన్నప్పుడు వెళ్ళేవాడిని...చాలా మంచి పుస్తకాలు ఉండేవి అక్కడ.

లలిత గారు అని మా కుటుంబ మిత్రులు - లైబ్రేరియన్ గా ఉండేవారు, ఆవిడ చాలా ఆప్యాయతగా ఉండేవారు. ఆవిడ ఒక రోజు నాకు ఒక చిన్న పుస్తకం - అదే ఈ "యక్షప్రశ్నల" పుస్తకం ఇచ్చి "ఇది చదువుకో నాన్నా ఎప్పుడయిన ఖాళీ ఉన్నప్పుడు...... కానీ ఒక వారంలో తిరిగి ఇచ్చెయ్యి లైబ్రరీకి" అని అన్నారు.

అయిదు రోజులు అయిపోయింది కాని, నాకు ఆ పుస్తకం చదువుకోవడానికి కుదరలేదు . సరే ఇంక రేపు ఇచ్చెయ్యాలి అనగా రాత్రి పూట కూర్చుని అందులో ఉన్న విషయసూచికలోని ప్రశ్నల సారం అంతా ఒక పుస్తకంలో రాసుకున్నాను. అలా రాసుకున్న పుస్తకం ఈ విధంగా ఈ "యక్షప్రశ్నలని" మీ ముందుకు తీసుకుని రావడానికి ఉపయోగపడింది.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అసలు విషయం చెప్పటం మర్చిపోయా..ఈ యక్షప్రశ్నలు కూర్పు చెయ్యటానికి అసలు కారణం మా ఆవిడ శ్రీదేవి. ఆవిడ నన్ను యక్షప్రశ్నలు వేస్తూ ఉంటుంది, అంటే మంచి ప్రశ్నలే అనుకోండి..కొన్నిటికి నాకు సమాధానం తెలీదు , అందుకని అప్పుడు ఆ ప్రశ్నకి సమాధానం చెప్పలేక అంటూ ఉంటాను, "ఇంక మొదలు పెట్టావా ప్రశ్నల పర్వం..ఆ ధర్మరాజే నీకు సమాధానం చెప్పగలడే అని"..అలా ఒక రోజు అంటూండగ గుర్తుకు వచ్చింది, నా దగ్గర ఈ యక్షప్రశ్నలు ఎక్కడో ఉండాలి అని..సరే అని వెతికి మీ ముందుకు తీసుకుని వచ్చాను.

పాండవులు అరణ్యవాసం ముగించి అజ్ఞాత వాసము కి వెళ్ళబోతారనగా ఈ యక్షప్రశ్నల పర్వం జరుగుతుంది.
ఒక బ్రాహ్మణుడు పాండవుల వద్దకు వచ్చి " అయ్యా ..నా హవ్యకవ్యములకు ఉపయుక్తమయిన కవ్వముతో కూడిన అరణిని ఒక చెట్టుకి తగిల్చి ఉండగా, ఒక జింక ఆ చెట్టుని ఒరుసుకొని పోవుచున్నప్పుడు దాని కొమ్మునకు తగులుని ఆ అరణి పోయినది, కావున మీరు త్వరగా నాకు సహాయము ఒనర్చి ఆ అరణిని తెచ్చిపెట్టుడు" అని సహాయార్థియై నిలబడ్డాడు.

అప్పుడు ధర్మజుడు తన తమ్ములతో కలసి ఆ జింకని పట్టుకోసటానికి వెళ్ళి , దాహంతో ఆయాస భరితులై ఒక చోట సేద తీరుతూండగా, ధర్మజుని ఆజ్ఞ మీద నకులుడు పోయి దగ్గరలో ఉన్న ఒక యక్షుని ఆధీనమయిన తటాకములోని నీళ్ళు అందరికీ తీసుకుని పోదాము అని ప్రయత్నం మొదలు పెట్టాదు. అప్పుడు ఆ యక్షుడు, " అయ్యా ..ఇది నా అధీనములోని తటాకము, ముందు నా ప్రశ్నలకు సమాధానం చెప్పిన తరువాతే నీవు నీళ్ళు కొని పోవచ్చు" అని చెప్పగా, నకులుడు ఆ హెచ్చరికని పెడచెవిన పెట్టి నీళ్ళు తాగడానికి పోగా, ఆ నీళ్ళు తాగి మరణించెను.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

అలా ఒకరిని కనుగొందామని ఒకరు , వరసగా సహదేవుడు, అర్జునుడు, భీముడు వచ్చి ఆ యక్షుడి మాట లక్ష్య పెట్టక నీళ్ళు తాగి మరణించిరి.

అప్పుడు ధర్మజుడు ఆ తటాకమునకి వచ్చి మరణించిన సోదరులను చూసి..ఇది మామూలు మనుష్యుల పని కాదు అని ఎరిగి " అయ్యా, మీరు ఎవరు - ఎందులకు ఇంత కోపముతో మా సహోదరులని పొట్టన పెట్టుకున్నారు" అని అడుగగా , అంత ఆ యక్షుడు తన వృత్తాంతం తెలిపి " ముందు నీవు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పు" అని తన యక్షప్రశ్నలు మొదలుపెట్టగా, ధర్మజుడు చెప్పిన సమాధానములు ఈ కింది విధంగా ఉన్నాయి.

ఇంక చదువుకోండి...ఎక్కడ అన్నా తప్పులు కనిపిస్తే సహృదయంతో సరిదిద్దమని విన్నపం.

మీ వంశీ

PDF created with pdfFactory trial version www.pdffactory.com



ఆదిత్యుని ఏది ప్రేరేపించుచున్నది	పరబ్రహ్మము
అతని సహాయులు ఎవరు	దేవతలు
అతనిని అస్తమింపచేయునది ఏది	ధర్మము
దేనియందుంటున్నాడు	సత్యమందు
దేనిచే శ్రోత్రియుడగును	వేదమును చదువుటచే

PDF created with pdfFactory trial version www.pdffactory.com

దేనిచేత గొప్పతనమును పొందును	తపస్సుచే
దేనిచేత సహాయవంతుడవును	ధైర్యముచేత
దేనిచేత బుద్ధిమంతుడగును	పెద్దలసేవచేత
బ్రాహ్మణులకు దేవత్వమేది	బ్రహ్మచింత
వారికి సద్ధర్మమేది	తపస్సు
వీరికి మనుష్యభావమేది	మరణము
వారికి అసద్ధర్మమేది	నిందించుట
క్షత్రియులకు దేవత్వమేది	విలువిద్య
వారికి సద్ధర్మమేది	యాగము
వీరికి మనుష్యభావమేది	భయము
వీరికి అసద్ధర్మము ఏది	రక్షించక విడుచుట
యజ్ఞ సామమెట్టిది	ప్రాణము వంటిది
యజ్ఞ యజుస్సెట్టిది	మనస్సువంటిది

PDF created with pdfFactory trial version www.pdffactory.com

యేది యజ్ఞమును వరించును	ఋగ్వేదము
యజ్ఞము దేసిని అతిక్రమించదు	ఋగ్వేదమును
పడుచున్నవాటిలో ఏది శ్రేష్ఠము	వర్షము
చల్లెడువాటిలో ఏది శ్రేష్ఠము	విత్తనము
ప్రతిష్ఠకయిన వాటిలో ఏది శ్రేష్ఠము	గోవులు
కనెడివాటిలో ఏది శ్రేష్ఠము	పుత్రుడు
బ్రతికియుండియు బ్రతుకనివాడు ఎవడు	ముఖ్యమయిన యాగ యాగాదులు చెయ్యనివాడు
భూమికంటే పెద్దది ఏది	తల్లి
ఆకాశం కంటే పొడవు ఎవరు	తండ్రి
వాయువు కంటే జవము గలదేది	మనస్సు
తృణముకంటే లేసైనది ఏది	చింత
నిద్ర పోవుచు కనులు ముయ్యనివి ఏవి	మత్స్యములు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

పుట్టియు చైతన్యంబు పొందనిది ఏది	గ్రుడ్డు
దేనికి హృదయము లేదు	రాతికి
వేగముచేత ఏది పెరుగును	నది
దోవ నడిచేవాడికి అనుకూలమేది	గుంపు
గృహస్థునికి స్నేహితురాలు ఎవరు	భార్య
రోగపీడితునకి మిత్రుడెవరు	వైద్యుడు
మృతి చెందిన వానికి యేది మిత్రము	దానము
సర్వభూతములకధిపతి ఎవడు	అగ్ని
ప్రాచీనధర్మమేలాటిది	అమృతము వలె అనుభపించతగినది
జగత్తు యే ప్రధానముతో కూడినది	వాయుప్రధానము
ఎవడు ఒక్కడే సంచరించుచున్నాడు	సూర్యుడు
మంచుకు మందు ఏది	అగ్ని
సిండు జలమును ఏది పొందినది	భూమి

PDF created with pdfFactory trial version www.pdffactory.com

కీర్తి యేది ముఖ్యముగా కలది	దాన ముఖ్యముగా
సుఖము యే ఆధారముతో కూడినది	మంచి నడవడిక
గొప్పతనములలో ఉత్తమగొప్పతనమెది	నేర్పరితనము
ధనములలో ఉత్తమధనమేది	పిసికిడి
లాభములలో ఉత్తమలాభమేది	ఆరోగ్యము
సుఖములలో ఉత్తమ సుఖము ఏది	తృప్తి
ఏది ఉత్తమ ధర్మము	హింసించకుండుట
యెల్లప్పుడు ఫలించు ధర్మము యేది	వేదోక్తధర్మము

జనులుదేనిణచి దుఃఖించరు	మనస్సును
ఎవరితోటి సాంగత్యం చెడదు	సాధువులతోటి
దేనిని పిడిచి ప్రియుడవుచున్నాడు	గర్వమును
దీనిని పిడిచిన వాడు ఏడవడు	కోపమును
దేనిని పిడిచిన వాడు ద్రవ్యవంతుడగును	ఆశను
దేనిని పిడిచినవాడు సుఖవంతుడగును	లోభమును

PDF created with pdfFactory trial version www.pdffactory.com

పిప్రుని కొరకు దానమెందుకవును	పాపనివృత్తికై
పనివారలకు దానమెందుకవును	రక్షణకై
రాజులకిచ్చుట ఎందుకవును	భీతికై
లోకము దేనిచేత ఆవరింపబడినది	అజ్ఞానముచేత
లోకము దేనిచే ప్రకాశింపదు	చీకటిచే
దేనిచేత స్నేహితులను పిడుచుచున్నాడు	కృపణతచే
దేనిచే స్వగతమును పొందడు	సంగముచేత
పురుషుడెట్లు మృతించినవాడవును	దరిద్రుడయిన ఎడల
దేశమెట్లు చెడినదవును	రాజు లేనియెడల
శ్రాద్ధమెట్లు చెడినదవును	శ్రోత్రియుడు లేనియెడల
యాగమెట్లు చెడినదవును	దక్షిణ ఇవ్వని యెడల
దిక్కేది	సాధువులు
జలమేది	ఆకాశము
అన్నమేది	భూమి

PDF created with pdfFactory trial version www.pdffactory.com

విషమేది	యాచించుట
శ్రాద్ధ కాలమేది	బ్రాహ్మణుడు వచ్చినప్పుడు
తపస్సేది	తన ధర్మమననుష్ఠించుట
దమమెయ్యది	మనస్సునణుచుట
క్షమయేది	శీతోష్ణాదులనోర్చుట
లజ్జ ఏది	దుష్కార్యములనుండి మరలుట
జ్ఞానమేది	యథార్థమును తెలుసుకొనుట
శమమేది	చిత్తమణుగుట
దయ ఏది	అందరి సుఖము కోరుట
ఆర్జవమేమని చెప్పబడును	బుద్ధి సమముగా ఉండుటయని
పురుషులకు శత్రువు ఏది	కోపము
పురుషులకు వ్యాధి ఏది	లోభము
పురుషులలో సాధువెవడు	అన్నిటికనుకూలుడు

PDF created with pdfFactory trial version www.pdffactory.com

పురుషులలో అసాధువెవడు	దయలేని వాడు
మోహము ఏది	ధర్మములను తెలుసుకొనక ఉండుట
మానమేది	తనయందు పక్షముంచుట
ఆలస్యమేది	ధర్మములను చెయ్యకుండుట
శోకమేది	అజ్ఞానము
స్థైర్యమేమనబడును	తనధర్మమందు సందేహించకుండుట
ధైర్యమేది	ఇంద్రియనిగ్రహము
స్నానమేది	చెడ్డతలంపులేకుండుట
దానమేమిటిది	జంతువులను కాపాడుట
పండితుడెవడు	ధర్మములను తెలుసుకున్నవాడు
నాస్తికుడు ఎవడు	మూర్ఖుడు
కామమెయ్యది	సంసారహేతువే

PDF created with pdfFactory trial version www.pdffactory.com

మత్సర మేది	మనస్సున తపించుట
అహంకార మేది	నిండు అజ్ఞానము
దంభ మేది	చేసిన ధర్మమును తెలిపించుట
దైవ మేది	దానఫలము
పైశున్యమేమిటి ది	ఇతరుల నిందించుట

ఎక్కడ అన్నా తప్పులు కనిపిస్తే సహృదయంతో సరిదిద్దమని విన్నపం.

మీ వంశీ

Key words: Yaksha Prasna, Prashna, Dharma Raju, Pandavulu

Vamsi M Maganti www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com